నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జూలై 10 : సీఎం సహాయనిధి నిరుపేదల కుటుంబానికి వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ కోరారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 50 మందికి మం జూరైన సీఎం సహాయనిధి చెక్కులను వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి సహాయపడుతుందని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకే ప్రభుత్వం సీఎం సహాయనిధిని అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పల్లా నర్సింహారెడ్డి, కుక్కల గోవర్ధన్, సతీశ్, ఎల్లయ్య, దొంతినేని వెంకటేశ్వర్‌రావు, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కునాయక్, పాపానాయక్, రమేశ్, కొర్ర రాంసింగ్‌నాయక్ పాల్గొ న్నారు.

వన మహోత్సవం విజయవంతం చేయాలి

దేవరకొండరూరల్ : వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలోని మైనంపల్లి గ్రామంలో వననర్సరీని బుధవారం ఆయన తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో లక్ష పై చిలుకు మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. అనంతరం మైనంపల్లి పాఠశాలలో తరగతి గదుల మరమ్మతు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం, మర్రిచెట్టుతండాలో నాబార్డు, ట్రైకార్, ఆర్ఓ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మైత్రి ఉత్పత్తి దారుల సంఘం గోదామ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ గౌతమి రాంసింగ్, సీత్యానా యక్, నాబార్డ్ సీఈఓ ఖాజాతైలత్, దీప్లనాయక్, పాండు పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 10: ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ తాసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి కార్యాలయ సమయ పాలన పాటించాలన్నారు. భూ సమస్యలతో వచ్చే రైతుల ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్య పరిష్కారమయ్యే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న కార్యాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, సిబ్బంది ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి : ప్రత్యేకాధికారి శ్రీదేవి

సత్యనారాయణపురంలో మొక్క నాటుతున్న ప్రత్యేకాధికారి శ్రీదేవి

త్రిపురారం, జూలై 10: పరిసరాల పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, అడిషనల్ కలెక్టర్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మం డల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న వర్షాకాల వాతావరణానికి గ్రామాల్లో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలుతాయని, ముందస్తు జాగ్రత్తగా మురుగు కాల్వలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. అనంతరం సత్యనారాయణపురం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. శనివారంలోపు మిగిలి పనులైన డోర్లు, కిటికీలు, బండల పనులు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను చదువుపై విషయాలను అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవం సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయకుమారి, ఎంపీఓ కోడిరెక్క రాజేంద్రకుమార్, ఏపీఓ శ్యామల, ఏఈలు రవీందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, డాక్టర్లు రమావత్ శంకర్, ప్రియాంక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఫరీదా, వరలక్ష్మి కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సీఐ రాజశేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, జూలై 10 : సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం బుధవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గతంలో చేసిన తప్పులను మరల చేయకుండా ఉండాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. కొత్తగా వచ్చిన చట్టాలు కఠినంగా ఉన్నాయని తప్పు చేస్తే శిక్షణ తప్పదన్నారు. గతంలో ఉన్న నేర చరిత్రను వదిలేసి కుటుంబ సభ్యులతో సంతోషంగా మెరగాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-323532

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777638

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

● మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పార్వతమ్మకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, జూలై 10 : పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుక్కముడి వీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో రూ.2లక్షల ప్రమాద బీమా మంజూరైంది. సంబంధిత చెక్కును మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ వీరయ్య భార్య పార్వతమ్మకు ఆమె ఇంటి వద్ద బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, వాజిద్‌పాషా, మైబెల్లి, కామోజు మురళి, బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి : డీఈఓ

పెద్దవూర :కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో పాఠం చదివిపిస్తున్న డీఈఓ భిక్షపతి

హాలియా/పెద్దవూర, జూలై 10 : పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. హాలియా. పెద్దవూర కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పరిశీ లించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలూనాయక్, ఎస్ఓ హైమావతి హెచ్ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

విజేత కళాశాలలో జాబ్ మేళా

జాబ్ మేళాలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ

మిర్యాలగూడ, జూలై 10: మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం టాస్క్, విజేత కళాశాల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ మాట్లాడుతూ జాబ్‌మేళాకు 93 మంది నిరుద్యోగులు హాజరు కాగా 30 మందికి ఆయా కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు లభించగా నియామకపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. మేళాలో హెట్రో ల్యాబరేటరీస్ లిమిటెడ్, సీపీఈఎల్, ఈఎంఆర్‌పీ, జియో రిలయన్స్, శౌర్యా బిజినెస్ సొల్యూషన్ వంటి కంపెనీలు పాల్గొనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులు మల్లికార్జున్‌రెడ్డి, కోటేశ్వర్ రావు, నసీరొద్దిన్, శ్రవణ్, జీవన్‌సాయి, సుధీర్, అధ్యాపకులు బాలకృష్ణ, మధు, రమేశ్, స్వామినాయక్, సంతోష్, ఆఫియా, ప్రణవ్ పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై నైపుణ్య శిక్షణ

కూరగాయల సాగుపై రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు పల్లవి, రాములమ్మ

త్రిపురారం, జూలై 10 : మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు కూరగాయల సాగుపై నైపుణ్య శిక్షణ నిర్వహించారు. రైతులు కూరగాయలు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ రకమైన విత్తనాలను తీసుకోవాలి, ఏ విధంగా ఏ పంటను విత్తుకోవాలనే అంశాలను రైతులకు వివరించారు. ట్రేలలో వర్మీ కంపోస్టును ఎంత మోతాదులో నింపుకుంటే కూరగాయలు మొక్కలు, ఆకు కూరల మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులు ఇస్తాయని శాస్త్రవేత్తలు ఎస్.పల్లవి, ఎ.రాములమ్మ రైతులకు వివరించారు. రైతులు శ్రద్ధతో ఓపికగా పనిచేసుకుంటే తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు గడించవచ్చన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండలంలోని నెల్లికల్, జాల్‌తండా, ఎర్రచెరువుతండా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

చండూరు : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

గట్టుప్పల్(చండూరు), జూలై 10 : ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవా రం చండూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని, విద్యార్థులకు సరిపడా మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో మూగ జీవాలు వచ్చి విద్యార్థులకు ఇబ్బంది చేస్తున్నాయన్నారు. మధ్యాహ్నం బియ్యం బాగా లేకపోవడం వల్ల అన్నం సరిగా ఉడకడం లేదన్నారు. నాయకులు ఇరిగి ప్రవీణ్, కురుపాటి పరమేశ్, కొండ్రెడ్డి సాయి,నిఖిల్, పవన్, సాయి పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నకిరేకల్, జూలై 10 : పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో జిల్లాల్లో మంత్రులను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, కమ్మంపాటి శంకర్ హెచ్చరించారు. నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు, పుస్తకాల అక్రమ అమ్మకాలపై కనీస పట్టింపు లేకుండా పోయిందన్నారు. ట్యూషన్ ఫీజులు రాని కారణంగా రాష్ట్రంలో 16 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారన్నారు. ఈ పెం డింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టిన చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముస్కు రవీందర్, మహేశ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : మాట్లాడుతున్న నరేశ్

నేడు పలు గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం

కట్టంగూర్, జూలై 10 :అయిటిపాముల సబ్‌స్టేషన్ పరిధిలోని అయిటిపాముల, రసూల్‌గూడెం, రామచంద్రపురం, గంగదేవిగూడెం, మారమ్మగూడెం, మార్తవారిగూడెం గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆర్ఎన్‌జే కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాడ్గులపల్లి : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్నందున బుధవారం ఉదయం 7 నుంచి 11గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ కె.రవీందర్‌రెడ్డి తెలిపారు. చెరువుపల్లి, మాడ్గులపల్లి, ఇందుగుల, ఆగామోత్కూర్, పాములపాడు, సీత్యాతండా, మొల్కపట్నం, లక్ష్మీదేవిగూడెం, బుగ్గబావిగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

నల్లగొండ రూరల్,జూలై 10: పానగల్ పంప్ హౌజ్‌లో మోటర్లు రిప్లేస్‌మెంట్ చేయనుందున పట్టణంలోని పలు ప్రాంతాలకు గురువారం నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని లైన్‌వాడ, ఆర్.పి రోడ్డు, తులసీనగర్, పద్మావతి కాలనీ, రామగిరి, గాంధీనగర్, ఆర్టీసీ కాలనీ, విద్యానగర్, పానగల్ ,లెప్రసీ కాలనీ, శేషమ్మ గూడెం, కేశరాజుపల్లి, సంజయ్ గాంధీ నగర్, అమూల్య కాలనీ, శ్రీనగర్ కాలనీ, అలివేలు మంగా కాలనీ, శ్రీరామ నగర్, రామకృష్ణానగర్, రవీంద్రనగర్, తిరుమల నగర్ ,బండారు గార్డెన్స్, గిరికబావిగూడెం ప్రాంతాలలో నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఆర్టీసీ దేవరకొండ డిపో మేనేజర్‌గా రమేశ్‌బాబు

బాధ్యతలు స్వీకరిస్తున్న రమేశ్‌బాబు

చందంపేట(దేవరకొండ), జూలై 10 : ఆర్టీసీ దేవరకొండ డిపో మేనేజర్‌గా తల్లాడ రమేశ్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రాజీవ్ ప్రేమ్‌కుమార్ ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో కరీంనగర్ డిపోలో అసిస్టెంట్ వర్క్ మేనేజర్‌గా పని చేసిన రమేశ్‌బాబు ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయన స్వాగతం పలికారు.

కమిషనర్ ఆదేశాల మేరకే అర్చకుల నియామకం

నల్లగొండ సిటీ, జూలై 10 : కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే అర్చకుల నియామకాలను దేవాదాయ కమిషనర్ ఆదేశాల మేరకే నోటిఫికేషన్ జారీ చేసి నియామకం జరుగుతుందని ఈఓ జిల్లపల్లి జయరామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోపణలు ఎవరూ నమ్మవద్దని కోరారు.

ముదిరాజ్‌లను బీసీ'ఏ'కు మార్చాలి

● సొసైటీ జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణ

నకిరేకల్ : నోముల గ్రామంలో మత్స్యకార సంఘం జెండావిష్కరిస్తున్న వెంకటనారాయణ

నకిరేకల్, జూలై 10: ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ లోకి మార్చాలని జిల్లా అడ్‌హక్ కమిటీ చీఫ్ ప్రమోటర్, సొసైటీ అధ్యక్షుడు కనుకు వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని నోముల గ్రామ చెరువు సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికులు అన్ని విధాలుగా బలపడాలని, రాజకీయంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దాసరి భిక్షపతి, కార్యదర్శి నిదుర రమేశ్, డైరెక్టర్లు దేశకాని వేణుకుమార్, చెవ్వ పెద్ద వెంకన్న, చెవ్వ నాగరాజు, ప్రణీత్‌కుమార్, సభ్యులు ప్రవీణ్‌కుమార్, దామరచర్ల రాములు, నూకల లింగయ్య, నిదుర సైదులు, పెద్ద శ్రీరాములు, మర్రి సైదులు పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతి

చిట్యాల, జూలై 10 : ప్రభుత్వం రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తాసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ మాట్లాడుతూ రేషన్ కార్డు ఆధారంగా కాకుండా పట్టా పాస్ పుస్తకం ఆధారంగా బ్యాంకులో అప్పు తీసుకున్న పతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు లడే రాములు, బుచ్చిరెడ్డి, శంకరయ్య, కోనేటి రాములు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మండలి చైర్మన్ గుత్తా పరామర్శ

వెంకట్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దామరచర్ల, జూలై 10: మండలంలో అనారోగ్యంతో చనిపోయిన మృతుల కుటుంబాలను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహరెడ్డి బుధవారం పరామర్శించారు. మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ నాయకుడు వీరకోటిరెడ్డి బావ కందుల వెంకటరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాళ్ల వీరప్పగూడెంలో మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు తల్లి వారం రోజుల క్రితం మరణించడంతో సైదులను పరామర్శించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హాతీరాం, శ్రీనివాస్‌రెడ్డి, లావూరి మేగ్యానాయక్, బాల సత్యనారాయణ, సోము సైదిరెడ్డి, లావూరి శ్రీను నాయక్, కొనకంచి నర్సయ్య, ప్రకాశ్‌నాయక్, లింగారెడ్డి తదితరులున్నారు.

మాడ్గులపల్లిలో..

మాడ్గులపల్లి : మండలంలోని కుక్కడం గ్రామ బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడు కొత్త రామలింగం కూతురు కల్యాణి కలుపుముందు తాగి మృతిచెందడంతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మాట్లాడారు. యువతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ అల్గుబెల్లి గోవింద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మ, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, నాయకులు రాబర్ట్, నకిరేకంటి శ్రీను, నంద్యాల వెంకన్న, వేణు, మారయ్య, నంద్యాల వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య ఉన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు: గుంటిపల్లి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు, జూలై 10 : పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుంటిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిమాచల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత మేరెడ్డి కేశవరెడ్డి సొంత గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరించాలన్నారు. పలువురు గ్రామ మహిళలు ఎమ్మెల్యే ను కలిసి తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫోన్ కాల్ చేసి బస్సు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయాలని కోరా రు. అనంతరం మేరెడ్డి కేశవరెడ్డి పూలమాల, శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు యడవల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్‌రాహుల్ రెడ్డి, అంకతి సత్యం, పంచాయతీ రాజ్ ఏఈ వరలక్ష్మి, నూకల వెంకట్‌రెడ్డి, అంకతి వెంకటరమణ, యూత్ నాయకుడు మేరెడ్డి వెంకట్‌వివేక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రూపని కృష్ణయ్య, మాజీ సర్పంచులు మేరెడ్డి వెంకట్ రెడ్డి, సిరిశాల మల్లేశ్, యాకూబ్ అలీ, సైదాచారి, మర్రి మల్లయ్య, అనుముల పద్మనాభం, బొబ్బ రాజిరెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, సిరిశాల యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, రూపని వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

గేట్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినికి అభినందన

హాలియా: హాలియా పట్టణానికి చెందిన మిట్టపల్లి భావనకు ఇటీవల విడుదల చేసిన గేట్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 130 వ ర్యాంక్ సాధించింది. దాంతో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి బుధవారం హాలియాలో భావనను, ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

'బీసీ రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి'

ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు

మిర్యాలగూడ, జూలై 10: ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమ